కథ



వేంపల్లి
గంగాధర్

# వెనుకటి కాలం కాదు !

## మనుషులు... మనుషులు...

**ఎక్కడ చూసినా మనుషులు.... వీళ్ళందరూ ఎక్కడి నుంచి వస్తున్నారు?**

ఎక్కడికని ఉరుకులు పరుగులు పెడుతున్నారు...

దేవుడా ఎంత జనం.... ఎంత జనం... ఎక్కడి కెళ్ళినా క్యూ... క్యూ... క్యూ... జనం జనం.

భయం భయంగా వుంది సాంబయ్యకు.

బస్సులో కండక్టర్ టికెట్లు కొట్టడానికి సర్కస్ చేస్తున్నాడు.

కండక్టర్ తన దగ్గరికి రానే వచ్చాడు. కాళ్ళ కింది మూటను చూశాడు.

'ఏమయ్య బుద్ధి వుందా? జనానికే చోటు లేకుండా వుంటే మూట దారికడ్డంగా పెట్టావు....' కసురుకున్నాడు. సాంబయ్య ఏం మాట్లాడలేదు.

'ఇందులో ఏముంది?' ప్రశ్నించాడు.

'సీసాలు' జవాబిచ్చాడు.

'సీసాలా? ఏం సీసాలు?' అనుమానంగా అడిగాడు.

'తేనె సీసాలు'...

'నాటు సారా సీసాలా... కల్తీ కళ్ళు సీసాలా...' వెటకారంగా కళ్ళు ఎగరేశాడు కండక్టర్.

'ఏందయ్యా సామీ మాట్లాడతాండేది కల్తీ లేని తేనెసీసాలివి' తనని ఏదైనా అంటే పడ్తా గానీ తన సరుకునంటే పడననే కోపం సాంబయ్య స్వరంలో కన్పించింది.

'ఎందుకైనా మంచిది. వచ్చే స్టాపులో దిగిపో కొండదొర..... నీకూ మంచిది. మాకూ మంచిది.' కండక్టర్ ముందుకెళ్ళిపోయాడు.

తర్వాత స్టేజీలో సాంబయ్యను దించేశాడు.

సాంబయ్యకు కొత్తగా వుంది. తాను పుట్టినప్పటినుంచి యింత జనాన్ని చూసింది లేదు. పట్నానికి వచ్చింది లేదు. జనాన్ని చూస్తున్న కొద్దీ సాంబయ్య గుండెలో దడ పుడతా వుండాది.

తన చేతిలోని కాగితాన్ని మడతలు విప్పి చూసుకున్నాడు.

అక్షరాలు చమటకు నలిగిపోయి రంగు మారి కన్పించి, కన్పించని పరిస్థితిలో వున్నాయి. అడ్రస్‌లో వున్న కార్యాలయానికి తనని ఎవరు తీసుకెళ్ళగలరు? అడ్రస్ కనుక్కోవడం ఈ పట్నంలో అక్షరం ముక్కరాని తనకు సాధ్య మేనా? లేకుంటే తిరిగీ బస్సు ఎక్కి మళ్ళీ తన గూడేనికి తాను వెళ్ళిపోతే? నడి సముద్రంలో వున్నట్లు వుంది సాంబయ్య పరిస్థితి! దిక్కు తెలియడం లేదు. ఇప్పుడేం చేయాలి?

'ముందు ఈ సంచి బరువు వదిలించు కోవాలి!' అంతరాత్మ సలహా. యిక ఆలస్యం చేయలేదు.

దిగిన చోటనే; అదే బస్టాపులోనే సంచి మూత విప్పాడు. 'తేనే... తేనే... కల్తీలేని తేనే...' గట్టిగా కేకలు వేయసాగాడు. జనం సాంబయ్య ఆకారాన్ని; వస్త్రధారణను చూస్తున్నారు. ఎవడో కొండలోడులాగా వుండాడు. కల్తీలేని తేనే తెచ్చి వుంటాడు అని ఎవరికి వారే అనుకుంటూ వున్నారు లోలోపలే.

ఎవరో ముసలాయన వొకరు ముందు కొచ్చాడు.

'దీన్ని ఆయుర్వేదంలో కూడా వాడు కోవచ్చు కదా !' ప్రశ్నించాడు.

'బంగారంగా పెద్దాయన... ఇదిగో అరచేయి పట్టు రొంత రుచి జూడు' చేతిలోకి వంచాడు.

తేనె మధురంగా గొంతులోకి దిగింది.

'ఒక సీసా ఎంత?' అడిగాడు పెద్దాయన.

'ఐదు రూపాయలు' జవాబిచ్చాడు సాంబయ్య.

అనుమానంగా చూశాడు పెద్దాయన. ఒకవేళ పెద్దాయన బేరంఆడితే మరో రూపాయి తగ్గించాలనుకున్నాడు సాంబయ్య.

'యేంది? ఈ సీసా మొత్తం ఇస్తావు కదా!'అనుమానంగా అడిగాడుమళ్ళీ పెద్దాయన.

'నీకెన్ని కావాలో చెప్పుసామీ... దుడ్డదే ముండాది.... తగ్గించే ఇయ్యి... చెప్పాడు బేరం మళ్ళీ వెనక్కి పోతుందేమోననే అనుమానంతో.

మారు మాట్లాడకుండా పదిరూపా యల నోటు ఇచ్చాడు పెద్దాయన.

'ఎన్ని ఇయ్యాలయ్యా?' ప్రశ్నించాడు పదిరూపాయల నోటు కళ్ళకద్దుకుంటూ.

'మూడు సీసాలు' చెప్పాడు పెద్దాయన బేరం ఆడుతున్నట్లు.

'అట్నేగానీ సామీ... ఎవరన్నా అడిగితే రెండు సీసాలే ఇచ్చినానని జెప్పళ్ళి. లేకుంటే అందరూ అట్నే అడుగుతారని' వేడుకోలుగా చెప్పాడు సాంబయ్య.

### ఢిల్లీ ముఖ్యమంత్రి శీలాదీక్షిత్

ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి ప్రతిభావంతంగా ఉండాలి. ఆ వ్యక్తి ఆదర్శప్రాయమైన జీవితం సాగిస్తూ అనుక్షణం ప్రజల శ్రేయస్సు దృష్టిలో ఉంచుకోవాలి అంటారు శీలాదీక్షిత్. ఢిల్లీ ముఖ్యమంత్రి షీలాదీక్షిత్‌ను స్వర్గీయ ఇందిరాగాంధీ క్రియా శీలక రాజకీయాలలో పాల్గొనమని ప్రబోధించారు. అందుకు గాను ఆమెలో గల ప్రతిభా విశేషాలు కారణం అని వేరే చెప్పనక్కర్లేదు. ఇందిర నమ్మకం వమ్ము కాలేదు. షీలాదీక్షిత్ రెండవ పర్యాయం ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఎన్నిక అవ్వడం



ఆమె సమర్ధతకు పరిపాలనాదక్షతకు నిదర్శనం. ఒకానొక సందర్భములో కాంగ్రెసు పార్టీవారు ఆమెను "పరాయివ్యక్తి"గా చూసారు.

1999లో ఆమె ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షురాలుగా, కాంగ్రెసు పార్టీలో చీలికలు తెచ్చిన వారిని ఒక తాటిపైకి తెచ్చి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెసు పార్టీకి ఘనవిజయం సాధించిపెట్టారు. అనంతరం ఆమె 2003లో ఢిల్లీ ముఖ్యమంత్రిగా నియమితులయ్యారు. ఢిల్లీ నగరంలో సి.ఎన్.జి ఫ్యూయల్‌తో నడిచే వాహనాలను ప్రవేశపెట్టి, విద్యుత్‌సరఫరాను ప్రవేటీకరించి ఢిల్లీ రూపురేఖలను మార్చివేసారు.

తల ఆడించి వెళ్ళిపోయాడు మూడు సీసాలు తన బ్యాగులో సర్దుకొని పెద్దాయన.

ఈ దృశ్యాన్ని అక్కడే వున్న ఆటో వాళ్ళు కొందరు గమనించారు.

'ఏమయ్యా కొండదొర నీ తేనె మంచి దేనా?' ప్రశ్నించారు.

కొంత కాగితానికి పోసి అగ్గిపెట్టి పరీక్షించి చూశారు. ఇంకొంత అరచేతుల్లోకి పోసుకొని రెండుమూడు సార్లు తాగి చూశారు.

మరి కొందరు 'బెల్లం కలపలేదు కదా!' అని ప్రశ్నించారు.

ఏదైతే ఏముంది? ఆటో డ్రైవర్ల దెబ్బకు రెండు సీసాలు వూరికే పరీక్షకే అయిపోయాయి.

అయినా సాంబయ్య బాధ పడ్డంలేదు.

ఎవరికీ ఉచితంగా రుచికోసం గానీ; పరీక్ష కోసం గానీ ఇవ్వనని చెప్పడం లేదు.

ఎవ్వరినీ కసురుకోవడం లేదు. కోపం ముఖంలోఎక్కడా కన్పించడం లేదు.

అందరూ తాగి తేనె మధురంగా వుందని ప్రశంసిస్తుంటే పులకించి పోతున్నాడు. సంబర పడుతున్నాడు.

'ఇదేందయ్యా... మీరు మా చెంచు గూడెంకు వస్తే అప్పటికప్పుడు లేపి తేనె తీసిస్తా' నని ప్రేమగా చెప్తున్నాడు.

చూస్తుండగానే తేనెసీసాలు అమ్ముడు పోతున్నాయి. 'ధర....ఐదురూపాయలు...' జనమంతా ఆశ్చర్యపోతున్నారు. కొందరు సాంబయ్య సెల్‌ఫోన్ నెంబర్ అడుగుతున్నారు. ఆమాటే సాంబయ్యకు కొత్తగా వుంది. అర్థం కావడం లేదు.

ఇంకొందరు గుంపులో మధ్య నుంచి సీసాల్ని దొంగతనంగా పట్టుకుపోవడానికి శ్రీకారం చుట్టారు.

మరికొందరు సీసాలు తీసుకొని చిల్లర మార్చుకొస్తామని చెప్పి వెళ్ళిపోతున్నారు.

చూస్తుండగానే దాదాపు సగం సరుకు ఖాళీ అయ్యింది.

జనం గుంపులు గుంపులు చుట్టకొని వున్నారు. ఇంతలో జీపు వొకటి వచ్చి ఆగింది.

'రేయ్... కొండోడా... ఏందిరా నడి రోడ్డు ప్రక్కన బస్టాండు కాడ నీ చిల్లర వ్యాపా రం....' గొంతు కర్కశంగా వుంది.

ట్రాఫిక్ పోలీసులు.. ట్రాఫిక్ పోలీ సులు... జనంలో ఎవరో అన్నారు.

'దండాలయ్యా... దండాలయ్యా...' రెండు చేతులెత్తి మొక్కాడు సాంబయ్య.

'సరే... సరే... నీ ఉత్తుత్తి దండాలు ఎవడికి కావాలి గానీ సరుకు చూపించు..' సంచిలోకి పోలీసాయనే చేయిపెట్టి రెండు చేతుల్లోకి రెండు సీసాలు తీసుకున్నాడు.

'కల్తీ సరుకు కాదు కదా... కల్తీ అని తేలిందో బొక్కలో వేసి నీ మక్కెలు విరగదంతా' చెప్పాడు కోపంగానే.'అయ్యా... అయ్యా... మంచి సరుకయ్యా....' వేడుకోలుగా చెప్పాడు సాంబయ్య.

'సరే మరో రెండు సీసాలు చంకల్లో పెట్టు' అని ఒకేసారి నాలుగు సీసాలు తీసుకొని వచ్చిన దారినే వెళ్ళిపోయాడు. వాళ్ళ జీపు అలా వెళ్ళిపోగానే జనం మళ్ళీ గుమిగూడారు.

వ్యాపారం బాగా జరుగుతోంది.

'నువ్వు అబిడ్స్‌లో మా షాపు వుంది. మాకు హోల్‌సేల్‌గా ఎంత తేనె సప్లై చేయ గలవు? చెప్పు నీతో లింక్ పెట్టుకుంటాం. మీ గూడెం వస్తాం...' ఎవరోవ్యాపారి గట్టిగా అడుగు తున్నాడు. అతడు వాడిన ఇంగ్లీషు పదాలు సాంబయ్యకు సరిగ్గా అర్థం కావడం లేదు.

తల గోక్కున్నాడు.

'ఇట్లాగే ఒకసారి అమీర్‌పేట దగ్గర ఒక కొండదొర దగ్గర తేనె కొంటే అంతా బెల్లం పాకమని, అది తాగినప్పటి నుంచి ఇంటిల్లిపాదికి అనారోగ్యమైందని ....' ఎవరో ఒక ఆడమనిషి తనకు గతంలో జరిగిన సంఘటన చెప్పు కొస్తొంది.

ఆమె మాటలు వినగానే సాంబయ్యకు వళ్ళు మండినట్లు అయ్యింది. 'నిన్ను నా తేనె కొనమని కాళ్ళు పట్టుకొని అడిగినానా... ఏందమ్మ ఏం మాట్లాడతా వుండావు... నీకు రొంతన్నా మంచితనం వుండాదా...?' కోపం గానే కసురుకున్నాడు.

వీడితో గొడవ ఎందుకని ఆమె వెళ్ళి పోయింది.

తన తేనె సీసాల్ని ప్రేమగా నిమురు కున్నాడు సాంబయ్య. లో జేబులో భద్రంగా దాచుకున్న చిల్లరడబ్బును తడిమి చూసుకున్నాడు. నిమ్మళంగా వుంది ప్రాణానికి.

ఇంతలో మరో జీపు వొకటి వచ్చి

## మెహబూబా ముఫ్తీ సయీద్

'నేనొక్కదాన్నే రాజకీయాలలోకి వచ్చిన 'అమ్మ'ని. అయితే ఏ దేశం కూడా మహిళలను రాజకీయ రంగ ప్రవేశం చేయకుండా ఆపలేదు' అంటున్న ముఫ్తీ సయీద్ జమ్మూ కాశ్మీర్ పీపుల్స్ ప్రజాస్వామ్య పార్టీ అధ్యక్షురాలు.



అంతులేని ఆత్మవిశ్వాసంతో చేసే పని పట్ల నిబద్ధత ఉంటే ఏఅడ్డంకికూడా మహిళా ప్రగతిని అడ్డుకోలేదు. ఈ క్రమంలో విద్య ఒక్కటే గొప్ప ఆయుధంగా పేర్కొంటారు ఆమె.

కాశ్మీరు లోయలోని విషాధకర టెర్రరిస్ట్ కార్యక్రమాలపట్ల మహిళగా ఎటువంటి భయానికి - వత్తిడికి, రాజకీయానికి లొంగకుండా కాశ్మీరు లోయని ప్రశాంతమైన సుందర వనంగా మార్చాలనే ప్రయత్నమే ముఫ్తీ శక్తికి నిదర్శనం.

ఆగింది.

'రేయ్... ఎవర్రా నువ్వు... బస్టాపులో సంత పెట్టినావు. మేము ఎవరిమో తెలుసా... సేల్స్‌టాక్స్ ఆఫీసర్లం. నీకు పర్మిషన్ వుందా? కాగితాలు చూపించు...' పళ్ళు కొరుకుతూ అడిగాడు అధికారి.

సాంబయ్య కాళ్ళు వణికాయి. వళ్ళంతా చమటలు పట్టాయి. 'దండాలయ్యా... దండాలయ్యా... పొరపాటు అయిపోయినాది. నా దారికొద్దీ నేను వెళ్ళిపోతాను...' అంటూ కింద ప్రదర్శనకు పెట్టిన సీసాలు తీసి సంచిలో పెట్టుకోసాగాడు. అది సరే లేరా... ముందు సేల్స్ టాక్స్ కట్టు. అంటూ రశీదు వొకటి చించి సాంబయ్య చేతిలో పెట్టాడు. 'ఎంత దొరా... ఎంత కట్టాలి...' కళ్ళల్లో ఆవేదన. 'నీ దగ్గర ఎంత వుందో అంతా కట్టాలి. లేకుంటే నిన్ను లోపల పెట్టాలి ఇదిన్యాయం' చెప్పాడు అధికారి.

లోపలి బనీను జేబులోంచి కాగితాలన్నీ తీసి లెక్కపెట్టసాగాడు సాంబయ్య.

అధికారికి నవ్వు వచ్చింది.

'మొత్తం కట్టాలి. ఇంకా లోపల మిగిలిపోయిన చిల్లర కూడా తీసి ఇవ్వు' - మరోసారి వికృతంగా పళ్ళు కొరికాడు అధికారి. సాంబయ్య భయపడి జేబులో వున్న చిల్లరతో సహా తీసి అధికారి చేతుల్లో పోశాడు.

మరో నాలుగు తేనె సీసాలు తీసుకొని అధికారి నవ్వుకుంటూ వెళ్ళిపోయాడు.

సాంబయ్యకు దుఃఖం పొంగుకొచ్చింది.

తేనె సీసాలు అమ్మి సంపాదించిన సొమ్ము అంతా పోయింది.

తను తనగూడెంకు వెళ్ళ దానికి చార్జీలు కూడా లేవు. దిగులైంది. సరుకు చూసుకున్నాడు.

ఈ పది సీసాలైనా అమ్ముకొని యిక్కడ్నుంచి వెళ్ళిపోవాలి. అనే నిర్ణయానికి వచ్చాడు.

జనం మళ్ళీ చుట్టుకున్నారు. తేనె సీసాల ధర పెరగలేదు. చిరాకు లేదు. రుచి చూడాలనే వారికి యివ్వను అనడం లేదు. చూస్తుండగానే మరో ఐదు సీసాలు అమ్ముడైనాయి. మరో రెండు.. మరొకటి... జేబులోకి చిల్లర చేరుతోంది. బాధ కొంత తగ్గు తోంది. ఇంతలోనే మరోజీపు వచ్చి ఆగింది.

'రేయ్... గాడిద నా కొడకా... నువ్వు మనిషివా కాదా... నాటు సరుకు తెచ్చి ప్రజల ప్రాణాలు తీయాలని అమ్ముతా వుండావా...? డ్రగ్ ఇన్స్‌పెక్టర్ అంటే భయం లేకుండా పోయింది... సరుకు తెచ్చుకోవడం అమ్ముకొని పోతా వుండడం...' కోపంతో అధికారి కళ్ళు ఎరుపెక్కి వున్నాయి.

సాంబయ్య భయపడ్డాడు. కాళ్ళు వణుకుతున్నాయి. ఈ పట్నమేందో; అధికారు లేందో అర్థం కావడం లేదు. 'ఎక్కరా... జీపు... ఎక్కు' గదురుకున్నాడు అధికారి. మిగిలిపోయిన సరుకు సంచిలోకి వేసుకొని జీపులో వెనుక వైపు ఎక్కాడు సాంబయ్య.

ఆఫీసు కెళ్ళాక 'జరిమానా కడితే వదిలేస్తామని' చెప్పాడు డ్రగ్ ఇన్స్‌పెక్టర్. తన జేబులోని చిల్లర డబ్బంతా తీసి ఆయన టేబుల్ పైన పోసి రెండు చేతులు జోడించి కన్నీళ్ళతో నమస్కారం చేసుకున్నాడు సాంబయ్య.

కన్నీళ్ళతో కర్కశమైన అధికారుల హృదయం కరగదని సాంబయ్యకు తెలీలేదు.

సాంబయ్యపైన కేసు రిజిస్టర్ అయ్యింది. జైల్లో తోశారు. లాఠీలకు పని చెప్పారు. వళ్ళంతా కుళ్ళబొడిచారు. రక్తం కారుతోంది శరీరం. తన స్థితి చూసి తనకే సిగ్గేస్తోంది. చావాలనిపిస్తోంది. జైల్లో వాసన... కడపు తిప్పుతోంది. ముక్కు పగిలిపోతోంది. కాసేపు తర్వాత ఆకలి అవుతోంది.

ఆకలి... ఆకలి... తనకు పిడికెడు మెతుకులు ఎవరు పెడతారు? ఆకలి... అడవి... అడవి... తన అడవి జ్ఞాపకం వచ్చింది. తన భార్య, కొడుకు గుర్తుకొచ్చారు. గుండె పిండేసి నట్లుంది. తన గూడెం... అడవి... తెరలు తెరలుగా గుర్తుకొస్తా వుండాయి.

✿ ✿ ✿

ప్రకృతి పరవళ్ళు తొక్కే నల్లమల అటవీ ప్రాంతం. సత్యం, శివం, సుందరం అంటూ ప్రతిధ్వనించే శ్రీ శైలక్షేత్రంకు ఉత్తరానికి లోపలికి పాతాళగంగ దాటుకొని అట్నే ఎగువ కొండ దిగినాక తుమ్మల బైలు దాటుకున్నాక అట్నే పడమరకు రెండు కొండల దావగుండా కాలిబాట ఎంబడి మద్దిచెట్ల నడుమ నుంచి ఆకుపచ్చలోయ గుండా నడక సాగిస్తా

## రాజకీయ నాయకురాలు మమతాబెనర్జీ

మధ్యతరగతి కుటుంబంలో జన్మించి, అండగా ఏ గాడ్ ఫాదర్ లేకుండా పశ్చిమబెంగాల్‌లోని పేద ప్రజలలో ఎంతో ప్రేమాభిమానాలను సాధించుకున్నారు. కుమారి మమత బెనర్జీ ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్న మార్క్సిస్టు కమ్యూనిష్టు పార్టీని ప్రజాహిత అంశాలపైన నిలదీయగల సత్తా కలిగిన ఏకైక నాయకురాలు బెనర్జీ ఆమె మానవ వనరుల శాఖ యువజన వ్యవహారాలు క్రీడలు స్త్రీ శిశు అభివృద్ధి, రైల్వే శాఖలకు మంత్రిగా కేంద్ర ప్రభుత్వంలో పనిచేశారు.



'ఫైర్ బ్రాండ్ ఉమెన్'గా, 'బెంగాల్ టైగ్రెస్'గాను పేరు పొందిన ఆమె తాను నమ్మిన సిద్ధాంతాలకు నిలిచి నిర్భయంగా పోరాడుతారు. ఆమెను విమర్శించే వ్యక్తులు కూడా మమత స్వార్థం లేని మనిషి అని మెచ్చుకుంటారు. విప్లవాత్మక భావాలు కల్గిన ఆమె ఎప్పుడూ వివాహం చేసుకోవాలని భావించలేదు. ఆమె ప్రవాహ సదృశ ప్రసంగాలు తరచు వామపక్ష ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురి చేస్తుంటాయి.

ప్రజల శ్రేయస్సే ప్రధానమని మమత గాఢంగా విశ్వసిస్తారు.

లోలోపలికి సాగిపోతే వస్తాది చెంచుల గూడెం – మేకలబండ. ఐదుకుటుంబాలు... గూడెం మొత్తం జనాభా ఇరవైకి మించదు. అందరూ బంధువులే. అంకన్న, నాగన్న, గంగన్న, శివన్న... ఒక్కొక్కరుగా కళ్ళముందు కన్పిస్తా వుండారు. నీళ్ళాకాశం... మబ్బులు గుత్తులు గుత్తులుగా విరబూసి ఆనందంగా చినుకుల సవ్వడి చేస్తున్నాయి. ఆకాశాన్ని అందుకునే కొమ్మలతో ఎత్తైన తపసి, మద్దిచెట్లు వయ్యారాలు పోతున్నాయి. గుబురు పొదల్లోంచి అడవికోళ్ళ అరుపులు, ఒక చెట్టుపైనుంచి మరో చెట్టుపైకి ఎగురుతూఆడుకునే పక్షులు, కొండ బండల మాటున విప్పారిన అడవి పుష్పంలా తన గూడెం కళ్ళముందు కదులుతోంది. ప్రకృతికి మానవునికి మధ్య అనుబంధానికి నిలువెత్తు నిర్వచనంగా గూడెం పరవశిస్తోంది. ఇప్పపూలు శబ్దం లేకుండా చెట్టు నుంచి వేరవుతూ దారిని పూలమయం చేస్తున్నాయి. అందమైన దృశ్యం... అపురూపమైన దృశ్యం.... ప్రకృతి గీసిన వర్ణ చిత్రం.... చెంచుగూడెం.... చెంచుజాతి.... తాము చెంచులం... నిష్కళంక హృదయాలు.... కపటం తెలియని మనుషులు.. అభిమానించడం ఆప్యాయత కురిపించడం ఆత్మీయంగా కలిసి పోవడం తప్ప మరేవిధమైన మోసాలు తెలియని వాళ్ళు..గూడెంలోనేవుంటే సరిపోయేది.

పొరపాటున పట్నానికి తాను బయలు దేరాడు.

దీనికి కారణం ఎవరు ఆ మనిషి... ప్యాంటు లోపలికి షర్టు దోపుకొని కాళ్ళకు బూట్లు; మెడకు లావుపాటి బంగారుగొలుసు; ఐదు వేళ్ళకు ఐదు ఉంగరాలు పెట్టుకొని; నవ్వినప్పు డల్లా ఊగే బానకడుపుతో వచ్చిన ప్రభుత్వ అధికారి.

కొండ తేనె సరుకు; తపసి చెట్ల నుంచి తీసిన జిగురు రెండు సంచులకు పట్నానికి తీసుకొచ్చి సరుకు నాణ్యమైనదని కాగితం పొందితే మీ జీవితాలు బాగుపడిపోతాయని అడ్రసు ముక్క చేతిలోపెట్టి ఆ మనిషి వెళ్ళి పోయాడు. పట్నంజనాన్ని ఎప్పుడూ నమ్మడు సాంబయ్య. ఇంట్లో ఆడోళ్ళపోరు పడలేక బయలు దేరాల్సి వచ్చింది. ఇప్పుడిట్లా తన శరీరం రక్తం కారుతున్న స్థితి... రెండ్రోజుల తర్వాత వదిలి పెట్టారు సాంబయ్యను. వాళ్ళని వీళ్ళని ప్రాధేయ పడి లారీ నెక్కి శ్రీశైలం వరకు కష్టపడి రాగలి గాడు. అడవి దగ్గరవుతున్న కొద్దీ కళ్ళల్లో ఆనందం. శ్రీశైల మల్లికార్జునుడి గుడి నుంచి గంటల శబ్దం... మనసుకు ప్రశాంతంగా వుంది. మళ్ళీ తనలోకంలోకి తాను చేరుకో బోతున్న అనుభూతి.....

✿ ✿ ✿

కొండదారిలోకి అడుగుపెట్టగానే సరాలన్నీ జివ్వుమన్నాయి. అడవి తల్లి చల్లగ దీవిస్తూ గాలికెరటమై తాకింది. తంగెడుపూలు గూడెం కాలిదోవ వెంబడి స్వాగతమిస్తున్నాయి. మద్దిచెట్ల కావలి నుంచే బిగ్గర కేకను తన గుర్తుగా అరిచాడు. కొండ బండలు ప్రతిధ్వనిం చాయి. బదులుగా గూడెం దగ్గర్నుంచి మరో కేక విన్పించింది. అవును అది తన కొడుకు శివన్నదే. నాయన పట్నం నుంచి వస్తాండడనే ఆనందంతో వాడు రాళ్ళు రప్పలూ కంపలూ ఏవీ పట్టించుకోకుండా నిముషాల్లో తండ్రి దగ్గరకి వచ్చి చేరుకున్నాడు. వెనుకనే భార్య కూడా !

'ఏమైంది నాయనా.... ఏమైంది నాయనా...' కొడుకు సాంబయ్యను చూసి అడుగుతా వుండాడు.

'ఏం జరిగింది సామీ...' భార్య ఆందోళన పడ్తా వుండాది.

'ఏం జెప్పి నచ్చేది... పట్నంలో అందరూ దొంగనాయళ్ళుండారు. మంచితనం లేదు. దుడ్లు కనపడితే దోచుకుంటా వుండారు. కాలం మారిపోయింది. అడవిలో ఈ పులులూ, సింహాలూ, నక్కలూ, పాములే మేలురా... వాటి జోలికి పోతేనే ఏమైనా చేస్తాయి. పట్నం వాళ్ళు మనలాంటోళ్ళను జూస్తే చాలు దుడ్ల కోసం జైళ్ళలో కేసి సావకొడ్తా వుండారు.... బతికినంత కాలం ఆ మాయదారి పట్నానికి పోగూడదురో... అడవిలో వున్నన్నిరోజులూ మనల్ని అడిగేటోడు వుండడు. మన బతుకేదో మనం బతుకచ్చు...' ఆవేదనగా బండపైన కూలబడ్డాడు సాంబయ్య ఏడుస్తా !

కొడుకు, భార్య చెరొక ప్రక్క పట్టుకొని గూడెంకు చేర్చినారు. ఆకుపసరు నూరి శరీరానికి అయిన గాయాలకు పూసినారు. వేడివేడిగా తునకల కూర; సంగటి చేసి తిన్పించినారు.

'మనిషిని పశువు తిన్నా కొట్టినారు ఆ నా కొడుకులకు దూం తగల, సరక తగల, మట్టి కొట్టుక పోనూ...' అంటూ భార్య తిడ్తానే వుంది. సాంబయ్యను ఆ పరిస్థితిలో చూసి గూడెమంతా దుఃఖించింది. 'పట్నానికి యింకె వరూ వెళ్ళ కూడదని' తీర్మానం చేసుకున్నారు. రోజులు గడుస్తానే వుండాయి. క్రమక్రమంగా సాంబయ్య కోలుకుంటున్నాడు.

నడిరాత్రి పూట నిద్రలో 'పట్నం కల' వచ్చినప్పుడు 'దేవరా..కొట్టాకు... యింగెప్పుడూ నీ రాజ్యంలోకి రాను. బతికినంతకాలం మా అడవిలోనే వుంటాను. సావైనా బతుకైనా ఆడ్నే. దేవరా... కొట్టకు...' అని కలవరింత కేకలు పెడ్తా వుండాడు.

సాంబయ్య పరిస్థితి చూసి భార్య, కొడుకు కన్నీళ్ళు పెట్టుకొని బెరుకు బెరుకుగా చూపెట్టుకొని వుండారు. నిద్రలేపి నీళ్ళు తాపి కూర్చోబెడతాండరు.

మళ్ళీ పడుకున్న కాసేపటికే..... కల... పట్నం కల....'ప్యాంటు లోపలికి షర్ట్ దోపుకొని బాన కడుపుతో వున్న ఆకారం. దగ్గరగా... చాలా దగ్గరగా.... అతడి మెడలోని బంగారు గొలుసు మెరుస్తోంది. ఆ మనిషి దగ్గరి కొస్తు న్నాడు.... వస్తున్నాడు... వచ్చేస్తున్నాడు.... దగ్గరికి.... కి....'

'దేవరా..... బతికినంతకాలం నీ రాజ్యంలోకి రాను...' ఉలిక్కిపడి సాంబయ్య లేచి కేకలు పెడ్తా వుండాడు.

గూడెంలోని అందరూ వచ్చి ఈ తంతు చూస్తా వుండారు. నిదానించి ఏం జరి గిందని అడిగితే....

'లేచి నెత్తురు తాగిన పులి ముఖం కలలో కన్పిస్తా వుండాదని' చెప్పి సాంబయ్య మళ్ళీ నిద్ర పోవడానికి పూనుకున్నాడు.

బయట చుక్కలాకాశంలోని వెన్నెల కరిగి కరిగి మద్దిచెట్ల మీద మంచు బిందువుల్లా కురుస్తోంది. గుబురు పొదల్లోంచి అడవి కోళ్ళు కూస్తున్నాయి. ఇప్పపూలు శబ్దం లేకుండా చెట్టు నుంచి రాలుతున్నాయి. అడవి తల్లి చల్లగా దీవిస్తోంది గాలికెరటమై !